




# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

సోమవారం, మే 26, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## 'మన్ కీ బాత్' లో 'యోగాంధ్ర–2025' ప్రస్తావన.



- ఇవాళ మన్ కీ బాత్ కార్యక్రమం
- ఏపీ 'యోగాంధ్ర-2025' గురించి మాట్లాడిన ప్రధాని మోదీ
- ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేసిన ఏపీ సీఎం చంద్రబాబు
- యోగాంధ్ర లక్ష్యసాధనకు ప్రజలంతా ఐక్యంగా ఉన్నారన్న ముఖ్యమంత్రి
- జూన్ 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల యోగా కార్యక్రమాలు
- అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ రావాలని మోదీకి ఆహ్వానం

2లో

# కవిత వ్యాఖ్యలపై తొందరపడి స్పందించొద్దు!

భారాస నాయకులకు కేటీఆర్ అంతర్గత సమాచారం

కేసీఆర్‌తో భేటీ.. వివిధ అంశాలపై చర్చ

రాజకీయ పరిణామాలు, కాళేశ్వరం కమిషన్



హైదరాబాద్: ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీ నాయకులెవరూ తొందరపడి స్పందించవద్దని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. ముఖ్య నాయకులకు అంతర్గతంగా సమాచారమిచ్చినట్లు తెలిసింది. ఎర్రవల్లిలోని నివాసంలో భారాస అధినేత కేసీఆర్‌తో ఆదివారం కేటీఆర్ భేటీ అయ్యారు. ఇటీవల కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ బయటకు వచ్చిన విషయం తెలిసిందే. దానిపై ఆమె పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దయ్యాలున్నాయని, భారాసలో కోవర్టులను దూరం పెట్టాలని వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేసీఆర్, కేటీఆర్‌ల భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.

## కొత్తింట్లోకి సీఎం చంద్రబాబు

కుప్పంలో వేడుకగా గృహ ప్రవేశం

నియోజకవర్గ ప్రజలే ముఖ్య అతిథులు

తొలి రోజు నూతన గృహంలోనే సీఎం బస

# కుల గణనతో బడుగుల సాధికారత


ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి

కుల రాజకీయాలపై విశ్వాసం లేదని స్పష్టీకరణ

ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలతో భేటీ

న్యూఢిల్లీ: సమాజంలో వెనుకంజలో ఉన్న బడుగు బలహీన వర్గాలను ప్రధాన అభివృద్ధి స్రవంతిలోకి తీసుకురావడానికి కుల గణన ఒక కీలకమైన ముందడుగు అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. కుల రాజకీయాలపై తమకు విశ్వాసం లేదని అన్నారు. అణగారిన వర్గాల సాధికారితకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. భౌగోళికంగా అన్ని ప్రాంతాలు, వెనుకబడిన జిల్లాల ప్రజలు, మహిళల ప్రగతికి కట్టుబడి ఉన్నట్లు పునరుద్ఘాటించారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమావేశం ఆదివారం ఢిల్లీలో నిర్వహించారు. 20 మంది ముఖ్యమంత్రులు, 18 మంది




## చేపలు పడుతుంటే.. పోటీలకు పిలుపొచ్చింది

తెలంగాణ ఆతిథ్యం తనకు ఎంతగానో నచ్చిందని మిస్ ఇంగ్లాండ్ (ఫస్ట్ రన్నరప్) చార్లెట్ గ్రాంట్ తెలిపారు.

2లో

## కేసీఆర్ అవినీతిని ఈటల బయట పెట్టాలి

రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఫెయిల్

దోచుకున్న డబ్బు పంపిణీకే లేఖలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యే బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు రాష్ట్ర పార్టీ తరఫున పూర్తిస్థాయి మద్దతు ఉంటుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర

2లో



## చెన్నై చేరుకున్న పవన్ కల్యాణ్

- రేపు చెన్నైలో 'వన్ నేషన్... వన్ ఎలక్షన్' సెమినార్
- ముఖ్య అతిథిగా పాల్గొననున్న పవన్ కల్యాణ్
- ఎయిర్ పోర్టులో, హొటల్ వద్ద పవన్ కు ఘనస్వాగతం

2లో

## నా వద్ద 15లోపు థియేటర్లే ఉన్నాయి

- నిర్మాత అల్లు అరవింద్
- 'ప్రైవేట్ పెట్టుబడితో సినిమాలు చేస్తే గవర్నమెంట్ కంట్రోల్ చేస్తానంటాదేంటి' అని గతంలో పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలు
- 'ప్రభుత్వం సంబంధం ఏమిటి.. మాది ప్రైవేట్ వ్యాపారం'అనడం సరికాదన్న అరవింద్
- పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యల్ని అరవింద్ పరోక్షంగా ఖండించినట్టు ఉందంటున్న నెటిజన్లు

## బనకచర్లతో తెలంగాణకు భారీ నష్టం

సాగునీటి ప్రయోజనాలు కాపాడటంలో సర్కారు విఫలం : హరీశ్‌రావు

అనుమతుల్లేకున్నా కేంద్ర సహకారంతో ఏపీ పనులు చేసేస్తోంది

రాష్టానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్‌పట్టించుకోవడం లేదు




## పరిశ్రమలు రాష్ట్రం దాటకుండా చూడండి

ఉపాధి, ఆదాయానికి అవకాశం ఉన్న వాటిపై దృష్టి పెట్టండి

అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి సూచన

హ్యుందాయ్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు సబ్ కమిటీ ఆమోదం

హైదరాబాద్: యువతకు ఉపాధి కల్పించడంతో పాటు ఖజానాకు ఆదాయం సమకూర్చే పరిశ్రమలు రాష్ట్రం దాటకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఆదివారం ప్రజాభవన్‌లో



# ఆర్టీసీ డ్రైవర్ ఉద్యోగిగా- సామాజిక సేవలు

# -బీసీ కులాల బలోపేతంకై ముందడుగు వేస్తున్న యువ నేత.

## బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పలు ఉద్యమాలలో కీలక పాత్ర - గణం నరసింహా కురుమ

## బహుజన నాయకుడు గణం నరసింహ పై వార్త మిర్రర్ ప్రతినిధి ప్రత్యేక కథనం..??

సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామ పంచాయతీ మారుమూల గ్రామం కుర్మగూడెం గ్రామానికి చెందిన గణం నర్సింహ్మా కురుమ సామాజిక సేవా కార్యక్రమాలలో తనదైన శైలిలో బీసీ రాజ్యాధికారకై అనేక ఉద్యమాలు, కురుమ యువ చైతన్య నాయకుడిగా ముందడుగు

1999 లో తన సొంత గ్రామం కొత్తగూడెంలో రాజీవ్ గాంధీ యువజన సంఘం స్థాపించి సంఘం ప్రధాన కార్యదర్శిగా మొదలైంది. గ్రామంలోని యువత ను చెడుదు మార్గాల వైపు వెళ్లకుండా యువతను చైతన్యం చేయడం గ్రామ అభివృద్ధి లో ఎక్కడ అవినీతి అన్యాయం జరిగిన అక్కడికి వెళ్లి ప్రశ్నించి, న్యాయం జరిగే వరకు పోరాటం చేసేవారు.

రాజకీయ రంగ ప్రవేశం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి.!2000 సంవత్సరం లో రాజకీయల వైపు వెళ్లడం తెలుగుదేశం పార్టీలో చేరి కొత్తగూడెం గ్రాను శాఖ తెలుగుదేశం పార్టీ మండల కమిటీ నిర్మాణం కోసం హడక్ కమిటీ మెంబర్ గా అదే సంవత్సరం మండల ప్రచార కార్యదర్శిగా 2007 సంవత్సరంలో సంస్థాన్ నారాయణపురం మండలం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా పార్టీకి ఎన్నో సేవలను చేశారుపంచాయతీ పాలకవర్గ సభ్యుడిగా స్వగ్రామానికి సేవలు.!2001 సంవత్సరం లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్ గా పోటీ చేసి గెలుపొందడం జరిగింది. గ్రామ పంచాయితీ వార్డు మెంబెర్ గా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా అనేకమంది పేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, మహిళా సంఘాల కు సబ్సిడీ లోన్లు, దీపం కనెక్షన్లు, ప్రభుత్వం నుంచి పేదలకు వచ్చే గృహ నిర్మాణాలు, అనేక రకాలుగా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలలో పేదలకు అన్యాయం జరుగకుండా తన సేవలు అందించారు, అదేవిధంగా ప్రభుత్వం నుంచి గ్రామ అభివృద్ధి నిధులు రాబట్టడంలో విశేష కృషి చేశారు. అలాగే తెలుగుదేశం పార్టీలో వివిధ పదవులు పొంది పార్టీ బలోపేతం నకు తన శక్తి మేరకు పని చేసి పార్టీ జిల్లా, రాష్ట్ర, నాయకులతో మెప్పు పొందారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీలో ఉద్యోగం రాజకీయాలకు స్వస్తి.

2009 సంవత్సరం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్ గా ఉద్యోగం రావడంతో రాజకీయాలకు స్వస్తి పలకడం జరిగింది. ఆర్టీసీ డ్రైవర్ గా తన విధులు నిర్వహించు కుంటు ఆర్టీసీ కార్మికుల సమస్యలపై స్పందించడం అధికారుల నుండి కార్మికులకు ఇబ్బం దులు ఎదురు అయితే వారికి న్యాయం జరిగేలా కార్మిక సంఘాల నాయకులతో కలిసి పోరాటం లో భాగస్వామి అవుతూ 2019 సంవత్సరం నవంబర్ నెలలో జరిగిన 55 రోజుల ఆర్టీసీ కార్మికుల సమ్మె లో ప్రముఖ పాత్ర పోషించి తన సొంత మండల మైన సంస్థాన్ నారాయణపురం పరిసర గ్రామాల ఆర్టీసీ ఉద్యోగుల మండల కమిటీ కోకన్వీనర్ గా ఎన్నుకోబడ్డారు. మండల కేంద్రంలో వివిధ రాజకీయ నాయకులను, విద్యార్థి సంఘాల నాయకులను, కులసంఘాలను ఉద్యోగం సంఘాల నాయకుల అందరిన్నీ కలుపుకొని ఆర్టీసీ సమ్మెను వివిధ రకాలుగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఆ సమయంలో చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం,నల్గొండ లలో 10 సార్లు అరెస్ట్ అయ్యారు.

### మలిదశ ఉద్యమంలో ముందుండి మిలియన్ మార్చ్ ఉద్యమంలో కీలక పాత్ర.!

ఆర్టీసీ సమ్మెలో భాగంగా హైదరాబాద్ ట్యాంకుబండ్ పై మిలియన్ మార్చ్ ఉద్యమానికి ముందు ఉండి నడిచారు, తన గ్రామం నుండి హైదరాబాద్ మిలియన్ మార్చ్ కు వెళ్లే సమయంలో పోలీసుల నిర్బంధంలను తప్పించుకొని హైదరాబాద్ బ్యాంకుబండ్ వద్ద ఉన్న ఐదు అంచెల బారికేడ్లు ముళ్ళకంచేల అన్నిటినీ దాటుకుని మందలాది ముంది కార్మికుల తో ట్యాంకుబండ్ చేరుకొని ఆర్టీసీ కార్మికుల ఉద్యము. చరిత్రను చాటారు,

### ఆర్టీసీ డ్రైవర్ గా ఉద్యోగం- సామాజికవేత్తగా అనేక సేవా కార్యక్రమాలు.!

వృత్తి రీత్యా ఆర్టీసీ డ్రైవర్ ఉద్యోగం చేసుకుంటూ అనేరకాలుగా సేవ కార్యక్రమలు నిర్వహించారు. తను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేయడానికి పెట్లు పంచడం అలాగే రిపబ్లిక్ డే పంద్రాఆగస్టు సమయంలో క్రీడ నైపుణ్యం ఉన్న విద్యార్థులకు తన సొంత ఖర్చుతో బహుమతులు ప్రధానం చేస్తుంటారు. అలాగే ఆనాథ పిల్లలకు తన శక్తి కొద్దీ బియ్యం దానం చేయడం ఆర్థిక సాయం చేస్తుంటారు.

### కురుమ గూడెం ముద్దుబిడ్డ-కురుమ యువ చైతన్య సమితికి నాయకత్వం.!

2020 సంవత్సరం లో తన కులం సంఘం అయిన కురును యువ చైతన్య సమితికి



సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షులు ఎన్నుకోబడ్డారు. కురుమ యువ చైతన్య సమితి మండల అధ్యక్షులు గా తన కులం వారిని రాజకీయాలు, రాజ్యాధికారం, వైపు పయనిచేలా ప్రభుత్వాల నుండి లభించే పథకాలు దక్కలంటే కులస్తుల నిర్వహించ వలసిన కార్యక్రమాలు మండలం లో అనేక సమావేశాలు నిర్వహించారు. కురుమల ఐకాన్ అయిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ గారి విగ్రహాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసి, అప్పటి హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారి చేతుల మీదుగా ఆవిష్కరణ గావించి వేలాదిమంది కురుములతో మొట్టమొదటి సారి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వారి బహిరంగ సభ నిర్వహించారు.

### బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ సారధ్యంలో బీసీ సంక్షేమ సంఘం లో చేరిక.!


2021 సంవత్సరం లో జాజుల శ్రీనివాస్ గౌడ్ సారధ్యంలో నడుస్తున్న బీసీ సంక్షేమ సంఘంనకు, నారాయణపురం మండల అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారిచే నియామకం పొంది మండలం లో బీసీ సంక్షేమ కార్యక్రమాలు అనేకం చేస్తు వెనుకబడిన కులాలకు చెందిన వారందరినీ కలుపుకుని రాబోయే కాలంలో బహుజన రాజ్యాధికారం సాధించి గోల్కొండ కోట మీద బహుజన జెండా వేగురవేయ దానికి ఉద్యమాలు నిర్వహించారు. కులగణన చేపట్టాలని దేశ రాజధాని ఢిల్లీలో బిసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమ పోరాటంలో ఢిల్లీ వెళ్లి పాల్గొన్నారు. మండలం లో బిసిల కు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన అన్యాయం జరిగిన నేను ఉన్నాను అంటూ వారి వద్దకు. వెళ్లి వారికీ ధైర్యం చెప్తు వారికి న్యాయం జరిగేలా విశేష కృషి చేస్తున్న విషయాన్నీ గుర్తించి అనతికాలంలోనే తేది 05/11/2023 లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా నియామకం చేయడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి గా తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జరిగిన బిసిల హక్కుల కోసం కులగణన కోసం జరిగిన దేశ రాజధాని ఢిల్లీలో కాగ్రెస్ పార్టీ కేంద్ర కార్యలయం ముందు జరిగిన ధర్నాలో, అదేవిధంగా హర్యానా, పంజాబ్, అమృత్ సర్ లలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బహుజనుల చైతన్యం కోసము అలాగే తన కులం అయిన కురుమ కులంలో ఉన్న వారందరికీ అందుబాటులో ఉండి ప్రత్యక్షంగా పరోక్షంగా ఆర్థికంగా సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు అటు తన వృత్తి ధర్మమైన డ్రైవర్ ఉద్యోగాన్ని ఇటు సామాజిక సేవని రెండిటిని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకెళుతున్నారు గణం నరసింహ కురుమ.వృత్తి ధర్మాన్ని కాపాడుతూ బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా మరిన్ని ఉద్యమాలు చేపడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను ఇలాగే కొనసాగించాలని కోరుకుంటూ.. గణం నరసింహ కురుమ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్

# 'మన్ కీ బాత్' లో 'యోగాంధ్ర-2025' ప్రస్తావన.

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఏపీకి చెందిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమాన్ని ప్రస్తావించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. 'యోగాంధ్ర-2025' లక్ష్యాన్ని చేరుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ ఐక్యంగా కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.ఐఈ లక్ష్య సాధనలో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు ఈ యోగా శిబిరాలు కొనసాగుతాయని తెలిపారు. వంద పర్యాటక ప్రదేశాలతో పాటు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యోగాను ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవమైన జూన్ 21న విశాఖపట్నంలో జరగనున్న వేడుకలకు హాజరు కావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ పోస్టు చేశారు. యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, విశాఖలో ప్రధాని మోదీకి స్వాగతం పలకడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.



# కేసీఆర్ అవినీతిని ఈటల బయట పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ చేసిన అవినీతిని ఈ సందర్భంగా కమిషన్ ముందు బయట పెట్టాలని ఆయనకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఫెయిల్ అయ్యాయని కిషన్‌రెడ్డి విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, కాంగ్రెస్ పాలనలో అదే పరిస్థితి పునరావృతం అవుతోందని చెప్పారు. కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన నిధులపై చర్చకు రావాలంటూ సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ చేతగానితనాన్ని బీజేపీపై రుద్దుతున్నారని విమర్శించారు. కేసీఆర్‌కు కవిత లేఖ రాయడంపై మాట్లాడుతూ దోచుకున్న డబ్బు పంచుకోవడం కోసం లేఖలు రాసుకున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు.

# చెన్నై చేరుకున్న పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదివారం రాత్రి చెన్నై నగరానికి విచ్చేశారు. 'వన్ నేషన్... వన్ ఎలక్షన్' (ఒకే దేశం... ఒకే ఎన్నిక) అనే అంశంపై సోమవారం ఉదయం చెన్నైలో జరగనున్న ఒక కీలక సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. అంతకుముందు, ఆదివారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమావేశంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఆ సమావేశం ముగిసిన వెంటనే ఆయన నేరుగా చెన్నైకి బయలుదేరి వెళ్లారు. చెన్నై విమానాశ్రయంలో పవన్ కల్యాణ్ కు ఆత్మీయ స్వాగతం లభించింది. తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీమతి తమిళిసై సౌందరరాజన్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. వీరితో పాటు తమిళనాడుకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, పర్యావరణవేత్త కె.ఎస్. రాధాకృష్ణన్, తమిళనాడు బీజేపీ నాయకులు ఎం. చక్రవర్తి, అర్జున మూర్తి, అమర్ ప్రసాద్ రెడ్డి తదితరులు కూడా విమానాశ్రయానికి వచ్చి పవన్ కల్యాణ్ కు ఘనంగా స్వాగతం తెలియజేశారు. పవన్ రాక వార్త తెలుసుకున్న జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో చెన్నై విమానాశ్రయానికి చేరుకున్నారు. పార్టీ జెండాలను ప్రదర్శిస్తూ, జయజయధ్వానాలు చేస్తూ తమ నేతకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం, పవన్ కల్యాణ్ హెూటల్ వద్దకు చేరుకోగా, అక్కడ కూడా ఆయనకు స్వాగత ఏర్పాట్లు కొనసాగాయి. బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్, పలువురు ఇతర బీజేపీ నాయకులు హెూటల్ వద్ద పవన్ కల్యాణ్ కు స్వాగతం పలికారు. సోమవారం జరగనున్న సెమినార్‌లో 'ఒకే దేశం... ఒకే ఎన్నిక' విధానంపై పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలను వెల్లడించనున్నారు.

# నా వద్ద 15లోపు థియేటర్లే ఉన్నాయి

హైదరాబాద్: 'రెండ్రోజుల నుంచి ఆ నలుగురు.. ఆ నలుగురు అని వినిపిస్తోంది. ఆ నలుగురుకి నాకు సంబంధం లేదు. ఆ నలుగురిలో నేను లేను. పదిహేనేళ్ల క్రితం ఆ నలుగురు అని మొదలైంది. ఆ తర్వాత ఆ నలుగురు కాస్తా పదైంది. అది ఎవరూ పట్టించుకోవడం లేదు. ఓ పది మంది దగ్గర థియేటర్లు ఉన్నాయి. ఆ నలుగురి వ్యాపారంలో నేను లేను. కోవిడ్ టైమ్ నుంచే నేను బయటకు వచ్చాను. తెలుగు రాష్ట్రాల్లో 1,500 థియేటర్లు ఉన్నాయి. కానీ.. తెలంగాణలో నాకున్నది ఒకే ఒక్క థియేటర్. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అన్నింటినీ వదిలేసుకుంటూ వస్తున్నాను. ప్రస్తుతం 15లోపు థియేటర్లు మాత్రమే నా దగ్గర ఉన్నాయి. వీటి లీజులు అయిపోయిన తర్వాత రెన్యువల్ చేయొద్దని నా సిబ్బందితో చెప్పాను. పాత అలవాటు ప్రకారం ఆ నలుగురిలో నా ఫొటోను వాడుకుంటున్నారు. నన్ను విమర్శిస్తున్నారు. దయచేసి మీడియా మిత్రులు ఆ నలుగురు న్యూస్‌లో నన్ను కలపకండి. నేను వాళ్లలో లేను. వారితో వ్యాపారంలో లేను'అని ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ప్రస్తుతం థియేటర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతల సెక్టార్స్‌లో థియేటర్ల రెవెన్యూ షేరింగ్, థియేటర్స్‌లో అద్దె చెల్లింపులు వంటి అంశాల నేపథ్యంలో తెలుగు చిత్ర పరిశ్రమలో విభిన్నమైన పరిణామాలు చోటుచేసుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ విషయంపై ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ స్పందించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ.. 'జూన్ 1 నుంచి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్స్‌ను మూసివేస్తారనే అంశంపై ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పందించిన విధానం చాలా సమంజసంగా ఉందని నాకనిపించింది.

## చేపలు పడుతుంటే.. పోటీలకు పిలుపొచ్చింది

డిజిటల్, హైదరాబాద్: తెలంగాణ ఆతిథ్యం తనకు ఎంతగానో నచ్చిందని మిస్ ఇంగ్లాండ్ (ఫస్ట్ రన్నరప్) చార్లెట్ గ్రాంట్ తెలిపారు. పలు వ్యక్తిగత కారణాలతో ప్రపంచ సుందరి పోటీల నుంచి మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ వైదొలిగిన తర్వాత ఆమె స్థానంలో చార్లెట్ గ్రాంట్ వచ్చారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని ట్రైడెంట్ హెూటల్‌లో 'ఈనాడు'తో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. "హైదరాబాద్ ప్రజల ఆప్యాయత నచ్చింది. వారు స్వాగతించిన తీరు బాగుంది. నేను సందర్శించని ప్రదేశాలను రానున్న రోజుల్లో చూడటానికి ప్రయత్నిస్తా. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేడుకలు, సంబరాలు చూస్తుంటే ముచ్చటేస్తోంది" అని తెలిపారు. "నాకు లభించిన ఈ అవకాశం.. అరుదైనది, ప్రతిష్ఠాత్మకమైనది. అలవాటులో భాగంగా పెరట్లో చేపలు పడుతుండగా ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనాలనే సమాచారం వచ్చింది. ఎంతో సంతోషపడ్డాను. ఫ్యాషన్ షోలో తెలంగాణ సంప్రదాయ వస్త్రాలతో పాల్గొనడం కొత్తగా అనిపించింది. క్యాన్సర్‌తో బాధపడుతున్న వారి సహాయార్థం.. 'బ్యూటీ విత్ ఎ పర్పస్'లో భాగంగా పెద్దఎత్తున విరాళాలు సేకరించాను. ఇప్పటికే పలు పోటీలు పూర్తయ్యాయి. రానున్న పోటీల్లో వందశాతం కృషి చేస్తా. ఈ పోటీల్లోని ప్రతి సందర్భం జీవితాంతం గుర్తుండిపోయేలా పదిలం చేసుకుంటా" అని చార్లెట్ గ్రాంట్ తెలిపారు.

## పరిశ్రమలు రాష్టం దాటకుండా చూడండి

పారిశ్రామిక పెట్టుబడులకు ప్రోత్సాహంపై సబ్ కమిటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యులైన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో పెట్టుబడులకు ప్రోత్సాహం, ఇప్పటికే చేసుకున్న ఎంవోయూల అమలులో ప్రగతి, కొత్త యూనిట్ల స్థాపనకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఒక పరిశ్రమ స్థాపిస్తే అందుకు అనుబంధంగా పెద్ద సంఖ్యలో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉన్న ప్రతిపాదనలపై దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన ఆచరణలోకి తీసుకురావాలని భట్టి అధికారులకు సూచించారు. ఇకపై ప్రతి శనివారం పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహక సమావేశాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు. ఒక పరిశ్రమ ఏర్పాటుతో అనేక అనుబంధ పరిశ్రమలు రావడం తద్వారా రాష్ట్ర యువతకు వేల సంఖ్యలో ఉద్యోగాలు, రాష్ట్ర ఖజానాకు భారీ ఆదాయం సమకూరే వ్యూహాత్మక ప్రాధాన్యతను అధికారులు దృష్టిలో పెట్టుకొని ఆ రకమైన ప్రతిపాదనలపై కసరత్తు చేయాలని సబ్ కమిటీ సూచించింది.



## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన - పరమేశ్వర్‌రెడ్డి

నాచారం, మే 25 ( వార్త మిర్రర్ ) :సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆకునూరి రాణి 55 వేలు, రాములు 47 వేలు, కోకొండ స్వప్న 55 వేలు, సాయి రెడ్డి మౌనిక రెడ్డి 60 వేలు, తయార బేగం 37 వేలు, జెర్రీపోతుల బాలరాజు 60 వేలు, రావుల అశోక్ కుమార్ 47 వేలుచొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్, ఈగ ఆంజనేయులుముదిరాజ్ ,ఉప్పల్ ,మల్లాపూర్,చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, కాప్రా సాయి గౌడ్, రాజేష్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుల తుమ్మల దేవి రెడ్డి, ఆకిటి ఆగం రెడ్డి, విట్టల్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, కుసంగుల సతీష్ ముదిరాజ్, అల్వాల్ భాస్కర్, అలుగురా అనిల్, జనగాం రామకృష్ణ, విజయ్, సతీష్ సత్యనారాయణ, పూజారి హనుమంతు, అమర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



జూన్ 1న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నట్లు యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బడుగు శ్రవణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూన్ 1వ తేదీన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఈ మెగా జాబ్ మేళా జరగనుందని, జాబ్ మేళాలో 100కు పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఆసక్తిగలవారు తమ బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లతో జూన్ 1వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు.మరిన్ని వివరాలకు 9133134760 నంబర్ ను సంప్రదించాలన్నారు.



## సంస్థాన్ నారాయణపురం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా అవ్వారి సుబ్బారావు-ప్రధాన కార్యదర్శిగా కాటేపల్లి వెంకటేశం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుమ్మడి అంజిరెడ్డి, శ్రీపతి రామ్ రెడ్డి, కొలను వేణుగోపాల్ రెడ్డి, కుందారం యాదయ్య గార్ల సమక్షంలో మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా అవ్వారి సుబ్బారావు, ఉపాధ్యక్షులు మైలా గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాటేపల్లి డాక్టర్ వెంకటేశం, కార్యనిర్వాహక కార్యదర్శులు ముత్యాల నరసింహ, దుబ్బాక స్వామి, బొడ్డుపల్లి అంజయ్య, పందుల సత్తయ్య, సరిపల్లి శంకరయ్య, మెగా వత్తు శివ, కోశాధికారి మంగ నరసింహ, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గుమ్మడి అంజిరెడ్డి మాట్లాడుతూ మండల కమిటీ గ్రామ కమిటీలు కలుపుకొని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను గ్రామాల్లో తెలియపరచాలని, తెలుగుదేశం పార్టీని మండలంలో బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులు నీల జంగయ్య, మమదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముత్యాల బిక్షపతి, వావిళ్ళపల్లి గ్రామ శాఖ కార్యదర్శి దుబ్బాక స్వామి, పుట్టపాక గ్రామ శాఖ అధ్యక్షుడు బలే బగంతయ్య, ఎర్ర మహేష్, వావిళ్ళ శ్రీధర్, మేకల వెంకటేశం, విడం వెంకటేశం, అనుముల చెన్నయ్య ఈ కమిటీలో పాల్గొన్నారు



## ఫాగింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నాచారం, మే 25 ( వార్త మిర్రర్ ) :

నాచారం డివిజన్ లో జరుగుతున్న ఫాగింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్. నాచారం డివిజన్ లో ప్రతిరోజు దోమల నివారణ కొరకై ఫాకింగ్ చేస్తూ ఉన్నాము. హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులో ఉన్న గుర్రపు డెక్క పూర్తిగా తొలగించడంతో హెచ్ఎంటి చుట్టుపక్కల ప్రాంతాలలో దోమల సమస్య కొద్దిగా తక్కువ ఉన్నది. పటేల్ కుంట చెరువులో గుర్రపు డెక్క విపరీతంగా పెరగడంతో బాబా నగర్, ఎర్రగుంట, రామ్ రెడ్డి నగర్, నాచారం విలేజ్, అంబేద్కర్ నగర్ చుట్టుపక్కల ప్రాంతాల వారు విపరీతమైన దోమల సమస్యతో ఇబ్బంది పడుతున్నారని చెరువు చుట్టూ విధిగా ఫాగింగ్ చేయాలని ఎంటమాలజీ సూపర్వైజర్ పరమేష్ కు సూచించడమైనది.

# హైదరాబాద్లో ఘనంగా కోటి బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమం

**బీసీలు సంఘటితమైతే సాధించలేనిది ఏమీ లేదు...**

**బీసీల హక్కులు , అవకాశాలు హరిస్తే సహించేది లేదు...**

**బీసీల సంఘటిత శక్తితో రాష్ట్రంలో సమానత్వాన్ని సాధిస్తాం..**

**ుదాసు సురేశ్ ,వ్యవస్థాపక అధ్యక్షులు**

**బీసీ రాజ్యాధికార సమితి...**



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...తెలంగాణాలో బీసీల సమైక్యతను, సంఘటిత శక్తిని పెంపొందించే దిశగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ప్రతిష్టాత్మకంగా బీసీల కోటి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి , విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు, మాజీ బీసీ కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ ల చేతుల మీదుగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ లాంఛనంగా ప్రారంభించారు.కార్యక్రమ ప్రాధాన్యతను వివరిస్తూ దాసు సురేశ్ ప్రారంభోపన్యాసం గావించారు.. తెలంగాణాలో బీసీల సమైక్యతను, సంఘటిత శక్తిని పెంపొందించే దిశగా ప్రతిష్టాత్మకంగా "బీసీల కోటి సభ్యత్వ నమోదు" కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించామన్నారు..బీసీ రాజ్యాధికార సాధన కోసం మొదటి విడతగా పది లక్షల మంది కార్యకర్తల సభ్యత్వ నమోదును జూన్ నెల చివరి వరకు పూర్తి చేస్తామన్నారు. గ్రామ,వార్డు,మండల,బస్తీ పట్టణ ,నియోజకవర్గ, జిల్లాలా వారీగా సభ్యత్వాల నమోదు కొనసాగుతున్నదనీ తదనంతరం ఎన్నికలు జరిగే గ్రామ పంచాయితీలు , మండలాలు , నియోజకవర్గాల వారీగా పటిష్ట కమిటీల నిర్మాణం చేపట్టనున్నామని తెలియాచేసారు. 15 సంవత్సరాలు పైబడిన ప్రతీ బీసీ బిడ్డకు సభ్యత్వ నమోదు అందుబాటులో ఉండనున్నదనీ, ఆన్లైన్లో కూడా సభ్యత్వ నమోదు ఫ్రీ గా చేసుకునే వెసులుబాటు కల్పించామని దాసు సురేశ్ పేర్కొన్నారు..క్రియాశీలక నాయకులకు ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించనున్నామనీ.. బీసీలకు నాయకత్వం చేపట్టాలనే ఆసక్తి కలిగిన యువ నాయకులకు,మహిళలకు అన్ని కమిటీలలో అధిక ప్రాధాన్యత కల్పించామన్నారు..కోటి సభ్యత్వాల నమోదు కార్యక్రమానికి బీసీ నాయకులు , ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ స్పీకర్, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో బీసీలు ఎక్కువ మొత్తంలో ప్రజాప్రతినిధులు కావడానికి ఈ సభ్యత్వ కార్యక్రమము చాలా ఉపయోగపడుతుందని అన్నారు. బీసీ ఇంటెలెక్టువల్ ఫోరమ్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు మాట్లాడుతూ ఒకప్పటిలా కాకుండా నేడు బీసీలు చాలా చైతన్యవంతంగా ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో బీసీ నాయకులు కోటి బీసీ నాయకుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన విజయవంతం చేయడానికి ప్రతి బీసీ బిడ్డ కార్యోన్ముఖులుగా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు..మాజీ బీసీ కమీషన్ చైర్మన్ వకుళభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రతి బీసీ బిడ్డ నేను బీసీ రాజ్యాధికార సమితిలో ఒక సభ్యత్వం పొందిన వ్యక్తినని సగర్వంగా చెప్పుకునే విధంగా కోటి బీసీల సభ్యత్వాలను నిర్ణీత కాలంలో పూర్తిచేసి బీసీ నాయకులకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాలన్నారు.బీజేపీ బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రాజ్యాధికారం మరియు కోటి బీసీ సభ్యత్వ కార్యక్రమాలను ప్రారంభించడం నూతన అధ్యాయానికి నాంది అని తెలిపారు..దాసు సురేశ్ బృందం చేస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం బి సీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, జాతీయ బీసీ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ,ఎర్ర సత్యనారాయణ , నందగోపాల్ , అడ్వకేట్లు శ్రీనివాస్ యాదవ్ , వంశీ కృష్ణ , రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకురాలు అరుణశ్రీ ,ప్రోగ్రామ్ కన్వీనర్ వైద్య రాజగోపాల్ , స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్, వంగ రవి, చిలువేరు రవీందర్, జిహెచ్ఎంసి మహిళా నాయకురాలు బండారు పద్మావతి, బొమ్మ నరేందర్, మంద వెంకటస్వామి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నందనం తాటి నీరా ఉత్పత్తుల కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి- మాజీ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం నందనం గ్రామంలో తాటి నీరా ఉత్పత్తుల కేంద్రాన్ని పరిశీలించి మీడియాతో మాట్లాడిన.. మాజీ ఎక్సైజ్ శాఖమంత్రి వి శ్రీనివాస్ గౌడ్,భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి,గత ప్రభుత్వంలో ఏడు కోట్ల రూపాయలతో నిర్మించిన తాటి నీరా ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రస్తుత రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి సందర్శించి వెంటనే ప్రారంభించాలని ఇక్కడ స్థానిక గౌడ కులస్తులకు ఈ ఉత్పత్తి కేంద్రంలో ఉద్యోగాలు కల్పించి ఈ తాటి నీరా ఉత్పత్తుల కేంద్రానికి బొమ్మగాని ధర్మం భిక్షం గౌడ్ పేరు పెట్టాలి జూన్ 2 వరకు ఈ కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కల్లుగీత కార్మిక పారిశ్రామిక రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, ఏవి కిరణ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, పడమటి మమత, తుమ్మల వెంకట్ రెడ్డి, కడమంచి ప్రభాకర్, జక్కా రాఘవేందర్ రెడ్డి, పలుసం రమేష్ గౌడ్, మట్ట ధనుంజయ గౌడ్ ర్యాకల శ్రీనివాస్, రాంపల్లి నాగేష్ గౌడ్, పడాల వెంకటేశ్వర్లు, బత్తిని కుమార్ గౌడ్, బబ్బూరి పెద్ద నరసింహ గౌడ్, కూనూరు అంజయ్య గౌడ్, కాసుల రామనర్సయ్య గౌడ్, భువనగిరి లాలయ్య గౌడ్, అజీమ్ ఎలిమినేటి విట్టల్ రెడ్డి, చింతల దేవేందర్ గౌడ్, పిన్నింటి మధుమోహన్ రెడ్డి, జనగాం మహేష్, సిలువేరు మధు, సుర్వి సంపత్ గౌడ్, నీల భరత్ గౌడ్, ములుగు నాగరాజు మోడపు జీవన్ గౌడ్, మోత్కుపల్లి అజయ్ గౌడ, బిఆర్ఎస్ నాయకులు, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు




# యంగంపల్లిలో అలంకార ప్రాయంగా డంపింగ్ యార్డ్

### - చెత్తను కాల్చేచేస్తున్న సిబ్బంది

### - నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులు




కల్వకుర్తి మే 25 వార్త మిర్రర్ ప్రతినిధి:-ప్రజల ఆరోగ్యంతో పాటు పంచాయితీలకు అదనపు ఆదాయం సమకూర్చాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ని అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి.యంగంప ల్లి గ్రామపంచాయతీ నిర్వాహకులు డంపింగ్ యార్డ్ లో చెత్తను కాల్చివేయడం జరుగుతుంది. పక్కనే రేకుల షెడ్డు నిర్మించినప్పటికీ వాటిని గాలికి వదిలి వేయడంతో అవి నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రజాధనం వృధాగా మారింది. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించి కంపోస్ట్ ఎరువు తయారు చేయాల్సి ఉండగా ఎక్కడ కూడా అమలు కావడం లేదు. నిధులు లేక పారిశుద్ధ్య కార్మికుల కొరతతో లక్ష్యం నెరవేయడం లేదు. ఒక్క షెడ్డు నిర్మాణానికి రూ "2.50 లక్షలు ఖర్చు చేశారు. పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ లోపంతో ఈ పథకం నీరుగారిపోయింది. సేంద్రియ ఎరువు తయారు చేయడం కోసం గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారాయి.చెత్తను కాల్చేచేస్తున్న సిబ్బంది పర్యవేక్షణ ఎక్కడ..?కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద తడి పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువును తయారు చేయాలి. ఇలా తయారు చేసిన ఎరువులను రైతులకు విక్రయించి గ్రామపంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చుకోవాలి.కానీ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇది నీరు గారుతుంది. చెత్త సేకరణ వరకే సక్రమంగా సాగుతుండగా దానిని వేరు చేసి వ్యర్థాలను ఎరువుగా తయారు చేసే కార్యక్రమాన్ని చేపట్టడం లేదు.ఇండ్ల నుంచి సేకరించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా తీసుకోవడం డంపింగ్ యార్డ్ లో డంప్ చేస్తున్నారు. తడి పొడి చెత్తని వేరు చేయకుండా కాల్చేస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఇదేవిధంగా కొనసాగుతుంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం పూర్తిస్థాయిలో విఫలం అవ్వడానికి కారణం గ్రామ పంచాయతీలో సిబ్బంది కొరత సిబ్బంది తక్కువగా ఉండడంతో పంచాయతీ కార్యదర్శులపై పని భారం ఎక్కువగా పడుతుంది. ముఖ్యంగా చాలా చోట్ల నీటి వసతే లేదు. ఈ సమస్యల పరిష్కారానికి ఉన్నత అధికారులు చొరవ చూపి చర్యలు చేపడితే ప్రభుత్వం అనుకున్న లక్ష్యంనికి అనుగుణంగా చేరుకుంటుంది. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...



## మాజీ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ను సన్మానించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం నందనం గ్రామంలో తాటినీర ఉత్పత్తుల కేంద్రాన్ని పరిశీలించడానికి వచ్చి విచ్చేసిన, మాజీ ఎక్సైజ్ శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో చిరు సన్మానాన్ని చేపట్టారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, చిలువేరు మధు, తుమ్మల వెంకటరెడ్డి, బత్తిని కుమార్ గౌడ్, ఎలిమినేటి విట్టల్ రెడ్డి, చింతల దేవేందర్ గౌడ్, సురవి సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




## జూనియర్ లెక్చరర్ల వార్షిక ఇంక్రిమెంట్ ను వెంటనే చెల్లించాలి

### నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైన జూనియర్ లెక్చరర్లు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 25

తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం రోజున జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే జూనియర్ లెక్చరర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే జూనియర్ లెక్చరర్ లకు రెండవ వార్షిక ఇంక్రిమెంట్ ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ నిలుపుదల చేసినందుకు నిరసనగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే జూనియర్ లెక్చరర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష విధులకు హాజరైనారు. తమకు న్యాయబద్ధంగా వచ్చేటువంటి వార్షిక ఇంక్రిమెంట్ ను కొందరు ప్రిన్సిపల్స్ అన్యాయంగా నిలిపివేశారు అని జూనియర్ లెక్చరర్లు ఆరోపించారు. తక్షణమే ఇంటర్మీడియట్ ఉన్నత అధికారులు స్పందించి తమకు వార్షిక ఇంక్రిమెంట్ ను ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ బి711 అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర నాయకులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక

సోమవారం, మే 26, 2025



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 25

ఆదివారం సందర్భంగా జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ అంగ రంగవైభవంగా జరిగింది. సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారంను ఆరాధిస్తారు. ఇంతటి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వోడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్రావు, లత, ధర్మకర్తలు భారతాల సాగర్, గీత, దేవదాస్, ప్రదీప్, రవీందర్, రాజు, మల్లారెడ్డి, సత్యనారాయణ, అర్చకులు చిలక ముక్కు నాగరాజు తదితరలు పాల్గొన్నారు.



## మన్సూరాబాద్ డివిజన్ వీరన్న గుట్ట కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు జెక్కిడి రఘువీర్ రెడ్డి

**- పార్కు పనులు అభివృద్ధికి 30 వేల రూపాయలు సొంత నిధులను కాలనీ వాసులకు అందజేసిన రఘువీర్ రెడ్డి**


ఎల్బీనగర్, 25 మే :మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్న గుట్ట కాలనీ పరిధిలోని పార్కు స్థలం అభివృద్ధి కోసం జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సొంత నిధులతో మట్టి పోయించి అట్టి స్థలాన్ని సదును చేస్తున్న పనులను కాలనీ వాసులతో కలిసి బి ఆర్ ఎస్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి ఆదివారం పర్యవేక్షించారు. ప్రస్థుత జరుగుతున్న పార్కు స్థల పనుల ఖర్చుల కోసం 30 వేల రూపాయలను కాలనీవాసులకు అందజేశారు. ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ పార్కు నిర్మాణం కోసం తన వంతు ఆర్థిక సహాయం చేశానని ఎంతో మందికి ఉపయోగపడే ఈ పార్కు అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. చుట్టు పక్కల కాలనీల డ్రైనేజీ సమస్య పరిష్కారం చేయడానికి నిర్మిస్తున్న డ్రైనేజీ ఔట్లెట్ నిర్మాణ పనులను పర్యవేక్షించి స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ ఈ సందర్భంగా వీరన్నగుట్ట కాలనీ నివాసితులు నా దృష్టికి తీసుకువచ్చిన కాలనీ సమస్యలను ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని కాలనీ వాసులకు రఘువీర్ రెడ్డి హామీ ఇచ్చారు.



## రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 26 :

రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ గత 14 సంవత్సరాలుగా ప్రతి ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమంలో భాగంగా అమ్మ హెల్పింగ్ హాండ్స్ వారి సహకరంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తమ వారికీ సహాయకులుగా వచ్చి హాస్పిటల్ బయట రోడ్ల మీద అవస్థలు పడుతున్నవారి ఆకలి తీర్చటానికి అన్నదానం చేసే పుణ్యకార్యక్రమమును నిర్వహిస్తున్నారు అందులో భాగంగా నీలోఫర్ చిల్డ్రన్ హాస్పిటల్ మరియు ఎం ఎన్ జె కాన్సర్ హాస్పిటల్ వద్ద 300 మందికి అన్నదానం కార్యక్రమానికి టి ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ రాహుల్ మేకర్స్ ఆఫ్ మిల్క్ షేక్ ఫౌండర్ భాను ప్రకాష్ టీజీ ఐ టి వింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ పుణ్యకార్యం ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని నిర్వహిస్తున్న రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చైర్మన్, పెద్ది శంకర్ శివ నేత ప్రవీణ్ లక్ష్మణ్ బిటి నాయుడు రాజు, అభిలాష్ ,సూర్య భాయ్ లను అభినందించారు అలాగే దాతలు తమ సహాయ సహకారములు అందజేస్తే భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని పెద్ది శంకర్ తెలియజేశారు



## పెండ్యాల్ గ్రామంలో ఎస్ సి కమిటీ హాలు నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 26 :మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పరిధిలోని పెండ్యాల్ గ్రామం మాజీ సర్పంచ్ మంత్రి రాజేశ్ ఆధ్వర్యంలో పెండ్యాల్ ఎస్ సి సంఘం అధ్యక్షుడు యాచారం నరసింహ కమిటీ యువకులు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పెండ్యాల్ గ్రామంలో ఎస్ సి కమిటీ హాలు నిర్మించి ఇవ్వాలని కోరగా సబితా ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా కట్టిస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యాచారం దశరథ యాచారం రవీందర్ యాచారం నర్సింగ్ రావు యాచారం ముత్యం తొంట శ్రీకాంత్ యాచారం సుమన్ యాచారం గణేష్ సత్య అశోక్ రెడ్డి నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి...**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు**

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 25

తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని,విద్యారంగ సమస్యలను పరిష్క రించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు.ఆదివారం రోజున చౌటుప్పల్ మండలంలోని స్థానిక చందన ప్లే స్కూల్లో ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు మే 21 నుండి 25 25 వరకు నిర్వహించడం జరిగింది. ఈరోజు విద్యార్థి ఉద్యమం క్లాస్ ను కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ నిర్మాణం విశిష్టత క్లాసును తాళ్ల నాగరాజు బోధించడం జరిగింది.ఈ సందర్భంగా తాళ్ల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో అధికారులను వచ్చి 16 నెలలు గడుస్తున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని నిమ్మకు నీరు ఎత్తినట్లు ఈ ప్రభుత్వం వివరిస్తుందని రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించని దద్దమ్మ ప్రభుత్వమని, విద్యాశాఖ మంత్రి లేక సమస్యలు చెప్పుకుందామంటే వినే నాథుడు లేదని,పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని నాలుగు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్ విడుదల కాక విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని,అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రైవేట్ విద్య సంస్థలో లక్షలాది రూపాయలు దోపిడీ కొనసాగుతుందని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న




విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని చౌటుప్పల్ లో ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీని నెరవేర్చాలని, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నమని, లేనియెడల జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుందని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మెడబోయిన మమత, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు కాసుల నరేష్ ఈళ్ల రాహుల్, జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు నరేందర్, భవాని శంకర్, నేహాల్, గాయత్రి, భారత్, శ్రీమాన్, సిద్ధు, వరుణ్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## పాల్ సెట్లో %-% 1441 ర్యాంక్తో ప్రతిభ కనబరిచిన అంజలికి అభినందనలు- రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ మండలానికి చెందిన చేనేత కార్మికుల కుమార్తె ఏలే అంజలి పాల్ సెట్లో 1441 ర్యాంక్ సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చిందని, ఏలే అంజలికి అభినందనలు తెలిపారు స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఇటీవలే పదవ తరగతిలో 530 మార్కులు సాధించిన అంజలి, పాల్ సెట్లోనూ మెరుగు ర్యాంకుతో తన ప్రతిభను మరోసారి నిరూపించుకుంది. ఇదే స్ఫూర్తితో ఉన్నత చదువులు అభ్యసించాలని తెలిపారునేటి యువతీ యువకులు ఏలే అంజలిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు



## ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంత ఇంటి కల

**పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యంలి**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాంలి**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 26 :

మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ చల్లా నరసింహారెడ్డి గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలందరికీ ఇల్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అర్హులైన వారు ముందుకు వస్తే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని తెలియజేసారు. తదుపరి అంబేద్కర్ నగర్ లో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారుఅనంతరం ఇళ్ల నిర్మాణం పైన అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కార్పొరేటర్ బాలమణి రామచందర్, మీర్పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్దాల దశరథ మాజీ సర్పంచ్ పాండు గౌడ్ , కుమార్ కాంటెస్టెడ్ కార్పొరేటర్లు సొంటి వెంకటేష్ పరుశురాం శేఖర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మీర్పేట్ సోషల్ మీడియా కన్వీనర్ సిద్దేశ్వర చారి, ఐత రాజు, భాస్కర్, శ్రీనివాస్, యాదయ్య, శ్రీనివాస్ నేత.ఓం ప్రకాష్, కోటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 25

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో సాయి విద్యా మందిర్ హై స్కూల్ లో 2004-05 పదవ తరగతి బ్యాచ్ జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది.20 సంవత్సరముల తర్వాత కలుసుకున్న మిత్రులు స్కూల్లో చదివే రోజులను జ్ఞాపకం చేయించుకుంటూ గత మధుర స్మృతులను నెమరు వేసుకొని ఉల్లాసంగా గడిపారు. ఒకరిని ఒకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు.. ఆ రోజుల్లో చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యా మందిర్ ప్రధానోపాధ్యాయుడు మూర్తి, శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు సుచరిత, మధువిన్, స్పందన, రేణుక, గీతారాణి, సుభాష్, శ్రీకాంత్, నరేందర్ రెడ్డి, వినోద్ రెడ్డి, శ్రీనివాస్ గౌస్, కరుణాకర్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు





## చినుకు పడితే చాలు మిర్యాలగూడ రోడ్లు జలమయం

మిర్యాలగూడ మే 25:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో చిన్న వర్షం పడితే చాలు రోడ్లపైకి మురుగు కాలువలల్లోనీ మురికి నీటితో పాటు వర్షపు నీరు చేరి రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. ఫెర్టిలైజర్ బజార్ లోని మురుగు నీరంతా రోడ్డుపైకి చేరి ప్రజలకు ఇబ్బందులకు గురయ్యారు. మురుగు కాల్వల్లో ప్రజలు చెత్తా చెదారం వేయడం వల్ల, అదేవిధంగా మురికి కాల్వల్లో మురుగు శుభ్ర పర్చకపోవడంతో చెత్తా చెదారం పేరుకు పోయి మురుగు అంతా రోడ్డుపైకి చేరడంతో వర్షాకాలంలో మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కాల్వల్లో చెత్తా తొలగించే పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## అక్కనపల్లి వీరయ్య-ఇందిరలకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన -మిత్ర బృందం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురం మల్లికార్జున్ నగర్ లో మిత్రుడు అక్కనపల్లి వీరయ్య – ఇందిరాల పెళ్లిరోజు సందర్భంగా వారి నివాసంలో కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ మాట్లాడుతూ అవధులు లేని ప్రేమానురాగాలతో మీ వైవాహిక జీవితం సాగిపోవాలని, సంసారం అంటే కలిసి ఉండడమే కాదు, కష్టాలైనావచ్చిన.. కన్నీరే వచ్చినా.! ఒకరినొకరు అర్థం చేసుకుని చివరి వరకు తోడు నీడగా ఉండడం అన్నారు నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్ మాట్లాడుతూ మూడుముళ్లతో ఒకటైన మీరు మూడు కాలాలపాటు చిలక గోరింకల్లా ఎప్పుడు సంతోషంగా కలిసిమెలిసి జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. కల్లెట్ల నర్సింగ్ సాగర్ మాట్లాడుతూ మమతా అనురాగాలతో మీ ప్రేమమయ దాంపత్య జీవితం ఎన్నెలైనా ఇలాగే ఉండాలని నలుగురి మంచి కోరే మీరు సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు

## బాలుడు అదృశ్యం

మిర్యాలగూడ, మే 25:-( వార మిర్రర్) మిర్యాలగూడ మండలం బి. అన్నారం గ్రామానికి చెందిన 15 సంవత్సరాల బాలుడు వట్టెపు జగదీష్ అదృశ్యమైనట్లు తల్లి బంగారమ్మ మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 23న బంధువుల పెళ్ళికి మిర్యాలగూడ వచ్చిన బాలుడు పెళ్లి కార్యక్రమాలు పూర్తయిన తర్వాత సాయంత్రం ఐదు గంటల నుండి కనపడకుండా అదృష్టమైనట్టు తెలిపారు. బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ దొరకకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. బాలుడి ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.